:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 29.08.2021 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, తి.తి.దే. ఆస్థాన విద్వాంసులు ::

**01.** పల్లవి : విడువరాదెంతైన వెట్టివాఁడనైనా నీకు ।
కడవారు నవ్వకుండాఁ కాచుకో నన్నును ॥ ॥ విడవరాదెంతైన ॥

**02.** చరణం : జ్ఞానము నే నెఱఁగ అజ్ఞానముఁ నే నెఱఁగను ।
మానను విషయములు మరిగి ఎంతైనా ।
నీ నామము నొడిగి నీ దాసుఁడ ననుకొందు ।
దీనికే వహించుకొని దిద్దుకో నన్నును ॥ ॥ విడవరాదెంతైన ॥

**03.** చరణం : అకర్మము నెఱఁగను సుకర్మము నెఱఁగను ।
ప్రకట సంసారముపై పాటు మానను ।
ఒక పనివాఁడనై వూని ముద్రధారినైతి ।
మొకమోడి ఇందుకే గోమున నేలు నన్నును ॥ ॥ విడవరాదెంతైన ॥

**04.** చరణం : వెనకఁ గానను ముందు విచారించి కానను ।
నినుపై దేహధారినై నీకు మొక్కేను ।
ఘనుఁడ శ్రీ వేంకటేశ కన్నులెదుటఁ పడితి ।
కని పో విడువరాదు కరుణించు నన్నును ॥ ॥ విడవరాదెంతైన ॥

\- - -